



ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 9
సంచిక : 18
పేజీలు : 4

బుధవారం 13 ఆగస్టు, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## బాధితులకు భరోసాగా... సఖి కేంద్రాలు



**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**తక్షణ సాయం కోసం హెల్ప్ లైన్ 181**

**టి మీడియా, ఆగస్టు 12,ఖమ్మం:**

సఖి కేంద్రాల ద్వారా మహిళల హక్కులపై అవగాహన కల్పించాలని, అన్యాయానికి గురైన బాధితులకు అండగా భరోసా కేంద్రాలు రక్షణ కల్పిస్తాయని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలోని సఖి కేంద్రం, వన్ స్టాప్ సెంటర్, షీ టీమ్, భరోసా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భరోసా, సఖి కేంద్రాలలోని న్యాయ సలహా, మెడికల్, చిన్నారుల, కౌన్సిలింగ్ స్టేట్‌మెంట్ రికార్డింగ్ చేయు గదులను, రిజిస్టర్ రికార్డ్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ ను ఆశ్రయించిన వారి వివరాలను, బాధితులకు అందించిన న్యాయ, వైద్య, వసతి ఇతర సదుపాయాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకొని, సెంటర్ నిర్వాహణ తీరును కలెక్టర్ ఆరా తీశారు.ఇప్పటివరకు 2338 కేసులకు వివిధ రకాల న్యాయ సేవలు అందించినట్లు నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ కి వచ్చే బాధితులకు అన్ని రకాల సేవలు, సౌకర్యాలు సమకూర్చి న్యాయం అందించేలా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా నిర్వాహకులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి మహిళల రక్షణ, సమాజంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సఖి సెంటర్లు దోహదపడుతున్నాయని అన్నారు. హింసకు గురైన మహిళలు, యువతులకు ఒకే చోట వైద్య, పోలీసు, న్యాయ సహాయం అందించడం, కౌన్సెలింగ్ ఇవ్వడం, అవసరమైతే తాత్కాలిక వసతి కల్పించడం సఖి సెంటర్లలో చేస్తున్నామని తెలిపారు.గృహహింస, వరకట్న వేధింపులు, పని చేసే చోట వేధింపులు, లైంగిక వేధింపులు, ఆడపిల్లల అమ్మకం, అక్రమ రవాణా తదితర సమస్యలను ఎదుర్కొనే మహళలకు అండగా నిలుస్తున్నాయని అన్నారు. అన్యాయానికి గురైనా మహిళలకు ఏ సమస్య వచ్చినా నేరుగా హెల్ప్ లైన్ 181 ఫోన్ నెంబర్ ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అంతేకాకుండా సఖి కేంద్రానికి హఠాత్తుగా వివిధ కారణాలచే ఇంటి నుంచి బయటకు వచ్చిన బాధిత స్త్రీల కోసం తాత్కాలిక వసతి, అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు వారి తరుపున కేసుల నమోదు, ఎఫ్ఐఆర్ చేయించడం లాంటి సేవలు బాధిత మహిళలకు అందిస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఆర్. అరుణ, కో-ఆర్డినేటర్ జి. రాజకుమారి, లీగల్ కౌన్సిలర్ ఇ. అంజని, టి. శ్రావణి, కె. సరిత, యం. సుమలత, యం. పుష్పలత, యన్. నవీన్ కుమార్, సిబ్బంది, అధికారులు తదితరులు ఉన్నారు.



## మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

- **కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**టీ మీడియా, ఆగస్టు 12,పాల్వంచ :**



జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరము లో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశాన్ని నిర్వహించా రు. జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం, నియంత్రణ చర్యలు, శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ విని యోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూ చించారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలి గే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలనీ సూచించారు.

డీ అడిక్షన్ సెంటర్ ద్వారా అవసర మైన వారికి చికిత్స అందించాలన్నారు. అటవీశాఖ అధికారులు వారి పరిధిలోని అటవీభూములు పరిశీలించి గంజాయి


మిగతా 4లో...




## నాణ్యతలేని విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు

- **జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**

**టీ మీడియా, ఆగస్టు 12 ,మహబూబాబాద్:**

నాణ్యతలేని కల్తీ విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారుజిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో జిల్లాలోని కేసముద్రం మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు,రైతులకు నాణ్యత లేని కల్తీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, మండల కేంద్రంలోని ఓలం బస్వరాజం ఎరువుల షాపులో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, ఎరువుల స్టాక్ వివరాల రిజిస్టర్ ను, ఆన్లైన్ ద్వారా కేటాయించిన స్టాక్ వివరాలు, ఎరువుల తేదీ తదితర అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు,ప్రస్తుత సీజన్కు అనుగుణంగా రైతులకు ఎరువులు విత్తనాలు అందించాలని కృత్రిమ కొరత సృష్టించకూడదని ఆయన సంబంధిత డీలరు ఆదేశించారు,ఆన్లైన్ ద్వారా మాత్రమే రైతుల వివరాలు సేకరించి ఎరువులను విత్తనాలను విక్రయించాలన్ని విక్రయించిన ఎరువులకు సంబంధించి కచ్చితంగా బిల్లులు ఇవ్వాలని ఆయన సూచించారు, షాపు ముందు ఎరువుల స్టాక్వివరాల బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది నిత్యం


మిగతా 3లో...


**బ్యాంకింగ్, ఇన్సురెన్స్ రంగాలపై అవగాహన**


2లో...


**అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు**

- ఎమ్మెల్యే కోరం కనకయ్య


2లో...


## విపత్తుల నివారణకు ముందస్తు చర్యలు

- **మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి**

**టి మీడియా, ఆగస్టు 12, పాలేరు ప్రతినిధి :**



రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురవడం పాటు మున్నేరు వాగుకు భారీ వరద వచ్చే అవకాశం ఉన్నందున అందుకు అనుకూలంగా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని ఎదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తాసీల్దార్ పి.రాంప్ర సాదు తెలిపారు. మంగళవారం వరదల నుంచి బాధితులని కాపాడుకునేందుకు గాను అవసరమైన అత్యవసర వాహనాలు, ఇతర సామగ్రిని వారు పరిశీలించారు. గజ ఈతగాళ్లతో సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కమిషనర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి ఆదేశాలకు అనుగుణంగా మున్నేరు వరద విపత్తు నివారణకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఎదులాపురం మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని టోల్ ఫ్రీ నెంబర్ 9515 68 5414 తో పాటు ఖమ్మం రూరల్ తాసీల్దార్ కార్యాలయంలో సైతం మరో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు టోల్ ఫ్రీ నెంబర్ 833 193 0583 తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు

- ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టీ మీడియా ఆగస్టు 12 కామేపల్లి:**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంతోపాటుగా ఖమ్మం జిల్లా లోని కామేపల్లి మండలం ఇల్లెందు నియోజకవర్గాలలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం పండుగల కొనసాగుతుందని, అదేవిధంగా అర్హతను బట్టి రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే కొరం కనకయ్య తెలిపారు. ఇల్లెందు నియోజకవర్గంలోని ముచ్చర్ల వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్ లో పండుగల నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య, స్థానిక మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మల్లిబాబు యాదవ్ పడితాపురం పిసిసి అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు మండల తాహసిల్దార్ సిహెచ్ సుధాకర్ మండల పరిషత్ ఎంపీడీవో రవీందర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి తో కలిసి లతో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డు పత్రములను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరం కనకయ్య మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా కొత్తగా పెళ్లయిన వారికి నూతన పేర్ల నమోదు అవకాశం ఉండేది కాదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అరులైన లబ్ధిదారులందరికీ కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీ అవసరాలను బట్టి నిరంతరం కొనసాగే ప్రక్రియ అని అన్నారు. నగరంలో మొన్నటి వరకు ఆషాఢ మాసం బోనాల పండుగ జరిగిందని, ఇప్పుడు శ్రావణమాసం రేషన్ కార్డుల పంపిణీ పండుగ జరుగుతుందన్నారు. గతంలో రేషన్ కార్డు పై దొడ్డుబియ్యం ఇచ్చేవారని, అదిపేదలకు ఇబ్బందికరంగా ఉండేదని, దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం అందజేస్తుందన్నారు. ఇది గొప్పసామాజిక మార్పు అని పేర్కొన్నారు. పేద ప్రజల్లో మార్పు రావాలని ప్రభుత్వం మొదటి నుంచి దృఢ సంకల్పంతో పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీన జీతాలు పడుతున్నాయని, అలాగే ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను ఏ ఒక్కటి ఆపడం లేదని పేర్కొన్నారు. 200 యూనిట ఉచితఆపడం లేదని పేర్కొన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూపాయలు 500 కే గ్యాస్ సిలిండర్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అంత చేస్తుందని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకాలను కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి పేదలు ఉన్నచోటే పక్కా గృహాలు నిర్మించి ఇచ్చేందుకు 3500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించే నిర్ణయం ప్రభుత్వం తీసుకుందన్నారు. కోటి మంది మహిళలలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో జీరో ఒకటి తో మహిళలకు ఆర్థిక రుణాలు అందజేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సి రెడ్డి,నాయకులు మేకల మల్లిబాబు యాదవ్,సొసైటి చైర్మన్ ధనియాకుల హనమంతరావు, మార్కెట్ కమిటి డైరెక్టర్ మాళోత్ బావుసింగ్,ఆత్మ కమిటి డైరెక్టర్ దమ్మాలపాటి సత్యనారయణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.



## సీతారామా ఏచూరి 72జయంతి

**టీ మీడియా ఆగస్టు 12 కామేపల్లి:**

కామేపల్లి మండల కేంద్రంలో మంగళవారంసిపిఐ (ఎం )అఖిలభారత మాజీ కార్యదర్శి సీతారామ ఏచూరి72వ జయంతి నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ సీతారాం ఏచూరి కార్మిక కర్షకులపై మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గతంలో ఇండియా కూటమిని ఏర్పాటు చేసి రైతులపై తీసుకొచ్చిన నల్ల చట్టాలను వెనక్కి తిప్పి కొట్టే విధంగా ఆయన కృషి చేశాడని కార్మిక వర్గ ప్రయోజనాలు చేకూరాలని అనేక పోరాటాలు చేసిన నాయకుడిగా ప్రపంచ దేశాలకు ఆదర్శంగా సీతారామఏచూరి కార్మిక కర్షకుల పై తీసుకొస్తున్న చట్టాలకు వ్యతిరేకంగా ఆయన నిలబడ్డారని కమ్యూనిస్టు పార్టీకి ఆయన నిలబడ్డారని కమ్యూనిస్టు పార్టీకి ఆయన లేని లోటు తీరనిది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ మండల కార్యదర్శి శ్రీను భాగం రామారావు, కిషన్ ,గాంధీ ,అమృతపాల్గొని జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

## సిగ్నల్ సమస్యను పరిష్కరించాలి'

**టి మీడియా, ఆగస్టు 12, ఆళ్లపల్లి :**



ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ సమస్య పరిష్కరించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి, మర్కోడ్ అలాగే పరిసర 41 గ్రామాల వినియోగదారులు కోరుతున్నారు. ఆళ్లపల్లి, మర్కోడు, రఘూవాపురం, రామంజిగూడెం గ్రామాల్లో బీఎస్ఎన్ఎల్ టవర్స్ ఉన్నాయని, సుమారు 3 వేలకు మందికి పైగా వినియోగదారులు ఈ నెట్‌వర్క్ సేవలను వినియోగిస్తున్నారని, అయితే సిగ్నల్స్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వారు వాపోయారు. కరెంట్ పోతే సిగ్నల్స్ పోతున్నాయని, జనరేటర్లు ఉండి అధికారుల నిర్లక్ష్యంతో నిర్వహణ లేక టవర్స్ లో కరెంట్ పోయినప్పుడు సిగ్నల్స్ పోతున్నట్లు తెలిపారు. ఒక్కోసారి నాలుగైదు రోజులైనా సిగ్నల్స్ రావడం లేదని, రీఛార్జ్ నగదు వృథాగా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించి సిగ్నల్ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



## 20న విహెచ్పిఎస్ మహా గర్జన సదస్సు

- తూరు గంటి అంజయ్య మాదిగ

**టీ మీడియా,ఆగస్టు 12, ముదిగొండ :**

తూరు గంటి అంజయ్య మాదిగ ఎం ఎస్ పి మహాజన సోషలిస్ట్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులులి ,హాజరైమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో హామీని తక్షణమే అమలు చేసే విధంగా వికలాంగులకు 6000 పెన్షన్, వృద్ధులు వితంతవులు, ఒంటరి మహిళలు, గీత, నేత, బోదకాలు, కండరాల క్షిణిత, సమస్త చేయూత పెన్షన్ దారులకు 4000 వేల రూపాయలు పెన్షన్ పెంచాలని ప్రధాన డిమాండ్తో, 20 మధ్యాహ్నం 12 గంటలకు నేలకొండపల్లి మండల కేంద్రంలోలి శ్రీకర గార్డెన్ ఫంక్షన్ హాల్లోలి పాలేరు నియోజకవర్గం, ( అదనంగా ముదిగొండ మండలం) వి హెచ్ పి ఎస్, సి పి హెచ్ పి ఎస్ 5మండలాల వికలాంగుల చేయూత పెన్షన్ దారుల మహా గర్జన సన్నాహక సభ జరుగుతుంది. ముఖ్యఅతిథిగా :,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేయుచున్నారు ఈ మహా గర్జన సన్నాహక సదస్సుకు నేలకొండపల్లిమండలం, ముదిగొండ మండలంలి, తిరుమలాయపాలెంమండలం, కూసుమంచి మండలం, ఖమ్మం రూరల్మండలం నుండి, వికలాంగులు, సమస్త చేయూత పెన్షన్దారులు వేల సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరనిపిలుపునిస్తున్నాము.

## సెక్యూరిటీ సిబ్బందితో డిఎస్పి సమావేశం

**టి మీడియా, ఆగస్టు 12,పినపాక ప్రతినిధి:**



పినపాక నియోజకవర్గం పరిధిలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్, సింగరేణి, భారజల కర్మాగార సెక్యూరిటీ సిబ్బందితో మంగళవారం మణుగూరు డిఎస్పి వంగ రవీందర్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పారిశ్రామిక వాడల్లో చోరీలు, నేరాలు, ఉద్యోగులు ఆవాసముండే ప్రాంతాలలో దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,శాంతి భద్రత పట్ల సెక్యూరిటీ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో మణుగూరు సిఐ నాగబాబు, అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి, సింగరేణి సెక్యూరిటీ ఎస్ఓ శ్రీనివాసరావు,అధికారులు పాల్గొన్నారు.




## సెక్యూరిటీ సిబ్బంది సేవలు భేష్

**టి మీడియా, ఆగస్టు 12,పినపాక ప్రతినిధి:**

మణుగూరు సబ్ డివిజన్ పరిధిలోని కర్మాగారాలలో పనిచేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది సేవలు భేష్ అని మణుగూరు డిఎస్పి వంగ రవీందర్ రెడ్డి కొనియాడారు. మంగళవారం డిఎస్పి కార్యాలయంలో బి టి పి ఎస్, సింగరేణి, బారాజల కర్మాగారం ఉద్యోగుల నివాస కేంద్రమైన గౌతమి నగర్ కాలనీలో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది,కర్మాగారాల ఉద్యోగులతో ఆయన ప్రత్యక్ష సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సెక్యూరిటీ సిబ్బంది విధులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ సెక్టార్ల ద్వారా ఆయా కర్మాగారాలలో సెక్యూరిటీ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తూ అంకిత భావంతో పనిచేయడాన్ని ఆయన అభినందించారు. ఉద్యోగం ఏదైనాప్పటికీ ఇష్టంతో పని చేసినప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. కర్మగారాలలో విధులు నిర్వహించడం అంటే అందులోని ఆస్తిపాస్తులకు పర్యవేక్షిస్తూ, కాపాడుతూ భరోసాని ఇవ్వడమే అన్నారు. ఈ కార్యక్రమంలో పురం సిఐ జి అశోక్ రెడ్డి, గౌతమీ నగర్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంకింగ్, ఇన్సురెన్స్ రంగాలపై అవగాహన

**టి మీడియా, ఆగస్టు 12, ఖమ్మం బ్యూరో:**



విద్యతో పాటు ఆర్థిక క్రమశిక్షణ అవసరమని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. మంగళవారం స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాల ప్రాంగణంలో బి.యఫ్.యస్.ఐ. కన్సార్షియం మరియు టెక్నోజెన్ సంయుక్తంగా నిర్వహించిన అవగాహనా సదస్సులో బి.టెక్. చివరి సంవత్సరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కేవలం సాఫ్ట్వేర్ రంగం మాత్రమే ఉద్యోగం కాదని, బ్యాంకింగ్, ఆర్థిక మరియు ఇన్సురెన్స్ రంగాలలో కూడా ఎన్నో అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు వ్యక్తిగత జీవితంలో కూడా ఆర్థిక వ్యవహారాలపై నిర్దిష్ట ప్రణాళికలను కలిగి ఉండాలని దిశానిర్ధేశ్యం చేసారు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వేగంగా అభివృద్ధి చెందుతూ మూడవ స్థానంలో నిలిచిన భారతదేశంకు నైపుణ్యం కలిగిన విద్యార్థుల అవసరం ఉందని, అటువంటి విద్యార్థులకు తగిన శిక్షణను తాము అందిస్తామని బి. యఫ్. యస్.ఐ. ఆంధ్ర మరియు తెలంగాణా ప్రోగ్రాం డైరెక్టర్ యన్. గౌతమ్ తెలిపారు. తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) మరియు తెలంగాణా ఉన్నత విద్యా మండలి వారి సూచనల మేరకు ఏర్పడిన బి.యఫ్.యస్.ఐ. కన్సార్షియం విద్యార్థులకు ఐటి మరియు ఐటి అనుబంధ సంస్థలను బ్యాంకింగ్ రంగానికి అనుసంధానిస్తూ శిక్షణలను రూపొందించిందని టెక్నోజెన్ డైరెక్టర్ అభయమురళి తెలిపారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన బి.యఫ్.యస్.ఐ. కన్సార్షియం ద్వారా విద్యార్థులకు ఇండస్ట్రీకి తగ్గ రీతిగా బ్యాంకింగ్, ఇన్సురెన్స్ రంగాల పై నైపుణ్యాభివృద్ధిని అందించటం జరుగుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాఎం జి. ధాత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ

- పరిష్కారం కోసం సిపిఐ నిరసన
- స్పందించిన మున్సిపల్ కమిషనర్

**టి మీడియా, ఆగస్టు 12,ఖమ్మం:**



నగర పాలక సంస్థ 16,19వ డివిజన్లు శ్రీరాం సాగర్ రోడ్డు నెంబర్ 13లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారై రోడ్లపై నిలిచిన మురుగు నీరు కొద్దిపాటి వర్షం వచ్చినా పరిస్థితి నివాసాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వర్ణనాతీతం ఖమ్మం కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కారించాలని సిపిఐ ఖమ్మం నగర కార్యదర్శి షేక్.జానిమీయా తీవ్ర విమర్శలు చేశారు. రోడ్లపై నిలిచిన నీరు తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ రోడ్లపై నాట్లు వేశారు. సిపిఐ నిరసనతో స్పందించిన మున్సిపల్ అధికారులు రావడం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అధికారులు కమిషనర్ కు విషయం తెలపడంతో సిపిఐ నేతలు కమిషనర్ ను కలవడంతో సానూకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో నేతలు స్థానిక ప్రజలు నిరసన విరమించారు ఈ సందర్భంగా నగర కార్యదర్శి షేక్ జానీమీయా, సిపిఐ నగర కార్పోరేటర్ బి.జి.క్లెమెంట్ ఏరియా కార్యదర్శి వరద నర్సింహారావు మాట్లాడారు. సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, త్రీ టౌన్ ఏరియా కార్యదర్శి నూనె శశీదర్, సిపిఐ నాయకులు మాడుగుల నాగేశ్వరరావు,మాల కొండయ్య,మేంటవు రవి, రాంబాబు, కాల్ నాయక్, రంగయ్య, సిద్ది శ్రీను,కాట్ల నర్సింహారావు,కారం సామేలు, శ్రీరాం సాగర్ రోడ్డు నెంబర్ 13 నివాస ప్రజలు పి.విష్ణు మూర్తి, కె.నాగేశ్వరరావు, డి. ఉపేందర్, యం.సంధీప్, ఇటలీ తదితరులు పాల్గొన్నారు.



## దుఃఖంలో తోడుగా పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్

- బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

**టి మీడియా, ఆగస్టు 12, పాలేరు ప్రతినిధి :**
తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి మానవత్వాన్ని చాటుకుంది. జూలై 16వ తేదీ నుంచి 31వ తేదీ మధ్య మరణించిన వ్యక్తుల కుటుంబాలకు మంగళవారం ఒక్కో కుటుంబానికి రూ. 10వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సాయంతో తిరుమలయపాలెం మండలంలోని పిండి ప్రోలు, తెట్టెలపాడు, గోపాయిగూడెం, జింకలగూడెం, జల్లెపల్లి, హైదర్ సాయిపేట, సుబ్లేడు, హస్నాబాద్, లక్ష్మీదేవిపల్లి, రఘునాధపాలెం, కాకరవాయి, సోలిపురం, పైనంపల్లి, రాజారం, బచ్చోడు, బీరోలు, తాళ్ళచెరువు గ్రామాల బాధిత కుటుంబాలకు మానసిక ధైర్యం కలిగింది. ప్రజల కష్టసమయంలో అండగా నిలబడటం పీఎస్ఆర్ ట్రస్ట్ లక్ష్యమని, భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లం శ్రీను, రామసహాయం నరేష్ రెడ్డి, రామసహాయం అరవింద్ రెడ్డి, కొప్పుల అశోక్, బోడా మంగీలాల్, ఉన్నం రాజశేఖర్, అంబేద్కర్, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం

- పుస్తక పఠనం మానవాళి అభివృద్ధికి తొలి మెట్టు
- లైబ్రేరియన్ ఎస్.లలిత కుమారి

**టీ మీడియా ,ఆగస్టు 12, కామేపల్లి:**
జాతీయ గ్రంథాలయ దినోత్సవంను కామేపల్లి శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఎస్.లలిత కుమారి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రంథాలయ దినోత్సవ విశిష్టతను పాఠకులు, చందాదారులు, గ్రామస్తు లకు వివరించారు.



గ్రంథాలయ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని గ్రంథాలయ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. అనేకమంది జీవితాల్లో వెలుగులు నింపిన భాండాగారం గ్రం థాలయం అన్నారు. పుస్తక పఠనం మానవాళి అభివృద్ధికి తొలి మెట్టని మండల వ్యవసాయ శాఖ అధికారి, కామేపల్లి పంచాయతీ స్పెషలా ఫీసర్ బి.తారా దేవి అన్నారు. విజ్ఞానంతో పాటు వినోదమును పొందేందుకు గ్రంథాలయాలు వేది కలుగా నిలుస్తాయి అన్నారు. గ్రంథాల దినోత్సవం సందర్భంగా గ్రంథ పాలకురాలు లలిత కుమారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రంథాల యం ఆవరణలో లైబ్రేరియన్ లలిత కుమారి, ఏవో తారా దేవి, ప్రముఖ సామాజికవేత్త, జాతీ య ఉత్తమ అవార్డు గ్రహీత చిలుముల రమేష్ మొక్కలు నాటారు. నాటిన మొక్కలకు నీళ్లు పో సి రక్షణ కవచాలను ఏర్పాటు చేశారు. మొక్కలు నాటడం సామాజిక బాధ్యత అన్నారు. మానవా ళి మనుగడకు మొక్కలే మూలాధారం అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విరివిగా మొక్కలు నాటి పచ్చద నాన్ని పెంపొందించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంను అందించి ప్రగతి పథంలో పయ నించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆదర్శరైతు కొమ్మినేని భద్రయ్య, జర్పులరమేష్, తులసి, మదార్, రుక్మిణి, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళన బాట పట్టిన రైతన్న

**టీ మీడియా, ఆగస్టు 12 ,కొణిజర్ల :**
మండల కేంద్రానికి వీధి గ్రామాల నుంచి యూరియా బస్తాల కోసం వచ్చిన రైతులు సొసైటీ దగ్గర క్యూ లైన్ లో కట్టగా. సరిపడ యూరియా బస్తాలు రైతుకు అందకపోవడంతో. రోజు కాలు అరిగేలా మండల కేంద్రానికి తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నాడు రైతులు యధావిధిగా యూరియా బస్సుల కోసం మండల కేంద్రానికి చేరుకున్నారు. యూరియా అందకపోవడంతో రోజు చేలల్లో పనులన్నీ వదిలేసి యూరియా కోసం తిరగాల్సి వస్తుందని ఆవేదన చెంది ఆందోళన బాట పట్టారు. దీంతో రైతులు రోడ్డు ఎక్కడంతో వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ సూరజ్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో చర్చించి . వ్యవసాయ అధికారి బాలాజీ తో మాట్లాడి సరిపడ యూరియా రైతులకు అందుబాటులో ఉంచేలా చూడాలని చెప్పి హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.



# రోడ్డుకు ఈడ్చాలని చూస్తున్నవారికి గుణపాఠం

- పిఎస్ఆర్ రోడ్డు గృహ యజమానులు

**టి మీడియా, ఆగస్టు 12, ఖమ్మం బ్యూరో:**
గత నెలలో పిఎస్ఆర్ రోడ్డులో రోడ్డు విస్తరణ కొరకు మునిసిపల్ సిబ్బంది మార్కింగ్ చేయడం జరిగింది ఆ రోజు నుండి పిఎస్ఆర్ రోడ్డులో గల గృహ యజమానులమైన మా గుండెల్లో భయాందోళనలు మొదలయ్యాయి. ఈ విషయంలో 180 మంది గృహ యజమానులము ఒక్కటై తదుపరి సమావేశం ఏర్పాటు చేసుకొని తీర్మానం చేసుకుని మేము అందరము కలిసి మాకు రోడ్డు విస్తరణ వల్ల కలిగే కష్టనష్టాలను త్రీ టౌన్ ఏరియా కాంగ్రెస్ కోఆర్డినేటర్ అద్యక్షులు ఏ' బ్లాక్ కాంగ్రెస్ ఖమ్మం నియోజకవర్గం గౌరవ ఎర్రం బాలగంగాధర్ తిలక్ గారికి 35వ డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావుకి, త్రీ టౌన్ బీజేపీ మాజీ అధ్యక్షులు జిల్లా నాయకులు కొనతం లక్ష్మీ నారాయణ కీ కూడా తెలియజేయడం జరిగింది . తదుపరి గృహ యజమానులము అందరము కలిసి మేయర్ పునుకొల్లు నీరజ కీ తెలియ చేయడం జరిగింది. మరియు మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ని కూడా మేమందరము వెళ్లి కలిసి ఈ రోడ్డు విస్తరణ వల్ల కలిగే కష్టనష్టాలను ఇబ్బందులను వారికి వివరించడం జరిగింది.



మేయర్ సమక్షంలో, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యసానుకూలంగా స్పందించి 95 శాతం మంది ఈ రోడ్డు విస్తరణ కార్యక్రమమునకు సుముఖంగా లేని కారణంగా రోడ్ విస్తరణ కార్యక్రమం చేపట్టబోమని మాకు హామీ ఇవ్వడం జరిగింది. మా పిఎస్ఆర్ రోడ్ లో 95 శాతం మంది గృహ యజమానులు 130 గజాల లోపు గృహములు కలిగిన వారము ఉన్నాము మా 95% మందిలో బీద మధ్యతరగతి కుటుంబీకులమే ఎక్కువగా ఉన్న కారణంగా ఈ రోడ్డు విస్తరణలో కూలగొట్టబడిన ఇళ్లను తిరిగి లక్షల రూపాయలు ఖర్చుపెట్టి పునర్నిర్మించుకుని ఆర్థిక స్తోమత ఉన్న వాళ్ళం కూడా మాలో లేరు ఈ రోడ్డు విస్తరణలో కొంతమంది ఇల్లు పూర్తిగా పోగా మరి కొంతమంది ఇల్లు చాలా తక్కువ విస్తీర్ణంలో అనగా 2 నుండి 3 అడుగులు మాత్రమే మిగిలే అవకాశం ఉంది కానీ ఇల్లు కూలగొట్టి మమ్మల్ని రోడ్ న పడేయడం అభివృద్ధి అంటే అట్టి అభివృద్ధి మాకు అవసరం లేదని తెలియజేస్తున్నాములి పై విషయములు అన్నింటినీ తెలియజేయుచు గౌరవ మేయర్ మరియు మున్సిపల్ కమిషనర్ గారికి 180 మంది గృహ యజమానులు సంతకం చేసిన వినతిపత్రం కూడా సమర్పించడం జరిగినది కమిషనర్ ని కలిసిన సందర్భంలో మేము మా పిఎస్ఆర్ రోడ్డులో రెండువైపులా కాలువలపై ఉన్న నిర్మాణాలను మేమే స్వచ్ఛందంగా తొలగించుకుంటామని మనవి చేయుచూ తదుపరి రెండువైపులా సిసి డ్రైన్ ను సిసి రోడ్డును నిర్మాణం చేయించి ఇవ్వమని కోరగా అందుకు వారు అంగీకరించినారు . పిఎస్ఆర్ రోడ్డు గృహ యజమానులమైన మమ్మలను మానసిక క్షోభకు కు గురిచేస్తూ మా వ్యక్తిగత ఆస్తులకు నష్టం కలిగించాలని రోడ్డుకు ఈడ్చాలని చూస్తున్నటువంటి రాజకీయ నేతలకు ఎన్నికల క్షేత్రంలో తగిన గుణపాఠం తెలియజేస్తాము.



## 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

- సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను

**టీ మీడియా, ఆగస్టు 12, పాలేరు ప్రతినిధి:**
తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ నిరసన చేపట్టారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేసిన ఆర్డినెన్స్ పై గవర్నర్ సంతకం చేయాలని ఆయన డిమాండ్ చేశారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటే రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని ప్రజాస్వామ్యాన్ని అసివేసే కుట్రలో బిజెపి ఉందని ఆయన విమర్శించారు ఎస్సీలు మైనారిటీలు ఇతర ప్రతిపక్ష పార్టీల ఓటరు లక్ష్యంగా చేసుకొని దాదాపు 65 లక్షల ఓట్లను దొంగలించడం ప్రజాస్వామ్యం పై దాడి చేయడమే అని ప్రత్యేకంగా ఎస్సీ నియోజకవర్గాల్లో ఓట్లను నాలుగు నుండి 60 శాతం వరకు ఓట్లు తొలగించారని ఇది ఎలక్షన్ కమిషన్ ని చేతిలో పెట్టుకొని దేశవ్యాప్తంగా బిజెపి కుట్రలకు పాల్పడుతుందని ఆయన విమర్శించారుఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మద్దినేని శ్రీనివాస్ పోలెబోయిన ముత్తయ్య కొమ్ము నాగేశ్వరరావు దాసరి మహేందర్ పోలబోయిన రామకృష్ణ వెంకన్న ఆరంపల వెంకన్న నర్సుల వెంకటేష్ కొలిశెలం స్వామి వేగినాటి మంగతాయారు, హరీష్ భూషయ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో, వీడియో గ్రాఫర్ నూతన కమిటీ ఎన్నిక

**టీ మీడియా ,ఆగస్టు 12 ,పాలేరు ప్రతినిధి:**
ఖమ్మం రూరల్ మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ రెడ్డిపల్లి గ్రామంలో మారెమ్మ గుడి దగ్గర శ్రీనివాసరెడ్డి ఫంక్షన్ హాల్ నందు నూతన కమిటీని ఖమ్మం జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్, ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులుగా మల్లెల వీరన్న ప్రధాన కార్యదర్శిగా తొర్రికొండ రవి కోశాధికారిగా ఎస్కే గౌసమీయా గౌరవాధ్యక్షులు పెరుమాళ్ళ పల్లి రమేష్ బాబు, కొండపర్తి రఘురాం ప్రసాద్ గౌరవ సలహాదారులు అరేంపుల రామమూర్తి బోయిన సంగయ్య ఉపాధ్యక్షులు యు శ్రీనివాసరెడ్డి జాయింట్ సెక్రెటరీ డి లక్ష్మణ్,ఏ రాజా . మీడియా కోఆర్డినేటర్ బచలకూరి వెంకటేష్ కార్యవర్గ సభ్యులు నునావత్ రవి, బి సాయి, బి సురేష్ సిహెచ్ మధు, వంశీ, గోపి, నరేష్, వేణు గోపి మహేష్ సాయి వకీల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యతలేని విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు

ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రస్తుతం వానకాలం సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని క్షేత్రస్థాయిలో సంబంధిత వైద్య సిబ్బంది ఆరోగ్య సేవలు అందించాలని, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయం తో కలిసి పని చేయాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, కేంద్రంలో తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రజలకు సీజనల్ అనుగుణంగా అందించే వైద్య కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు, కేసముద్రం మున్సిపల్ పరిధిలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని, డంపింగ్ యార్డ్, అంతర్గత పనులు పూర్తి చేయాలని సూచించారు, పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహాయం తీసుకుని ముందుకు సాగాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు, ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సిబ్బంది తదితరులు ఉన్నారు.



## అనుమానాస్పద వ్యక్తుల కదలికపై దృష్టి

- ఓఎస్డీ నరేందర్

**టీ మీడియా, ఆగస్టు 12,కొత్తగూడెం :**
అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని ఓఎస్డీ జి.నరేందర్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆఫీసర్, సిబ్బందితో మాట్లాడారు. గుత్తి కోయ గ్రామాలైన గడ్డిగుప్ప, మర్రిగూడెం, జగ్గారం, పాలెం వాగు గ్రామాల్లో నివసిస్తున్న గుత్తి కోయల గురించి విచారించి సిబ్బందికి సూచనలు చేసి, గుత్తి కోయ గ్రామాలకి కొత్త వ్యక్తులు ఎవరైనా వస్తే సమాచారం సేకరించాలని టూ టౌన్ ఇన్స్పెక్టర్ డి.ప్రతాప్, సిబ్బందికి సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని, తెలిసిన సమాచారాన్ని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

## కారేపల్లిలో సీతారాం ఏచూరి జయంతి

- ఉద్యమ మార్గదర్శి ఏచూరి



**టీ మీడియా,ఆగస్టు12, సింగరేణి(కారేపల్లి):**
అమరజీవి సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి జయంతిని మంగళవారం కారేపల్లి లోని భాగం రామనర్సయ్య భవన్‌లో నిర్వహించారు. ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) వైరా డివిజన్ నాయకులు వజ్జా రామారావు అధ్యక్షతన జరిగిన సభలో కారేపల్లి మండల సీపీఐ(ఎం) కార్యదర్శి కే.నరేంద్ర మాట్లాడుతూ సీపీఐ(ఎం), కమ్యూనిస్టు ఉద్యమాన్ని భారతదేశ నలుదిశల విస్తరింపజేసినాడన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతాన్ని భారత దేశ పరిస్థితుల కనుగుణంగా అన్వయించడంలో కీలక పాత్ర పోషించిన మేధావి అని కొనియాడారు. బీజేపీ అధికారం కోసం భారత జాతిని కులాలు, మతాలుగా విభజిస్తూ ఉన్మాదాన్ని పెంచి పోషిస్తుంద న్నారు. మతోన్మాద శక్తులకు ఎదుర్కొవటానికి ఇండియా కూటమికి రూపు రేఖలు దిద్దిన మార్గదర్శి ఏచారి అని అన్నారు. ప్రజలను చైతన్యపరిచి మతోన్మాద శక్తులు, ప్రజా సమస్యలపై పోరాటాలు నెరపటమే ఏచూరి కి ఇచ్చే నివాళ్లు ఆని అన్నారు. ఈకార్యక్రమంలో మున్నా, మోహన్ రావు, కుమార్, కృష్ణ, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పిన స్కూల్ బస్సు



**టీ మీడియా, ఆగస్టు 12,మోత్కూరు :**
ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు విద్యార్థుల భద్రతను పక్కన పెట్టి అనుభవం లేని డ్రైవర్లను నియమిస్తున్న తీరు మోత్కూరులో మరోసారి తీవ్ర విమర్శలకు గురైంది. మంగళవారం సెంటెన్స్ స్కూల్‌కి చెందిన బస్సు అదుపుతప్పి రోడ్డు పక్క గోతిలో పడిన ఘటనతో, చిన్నారులు ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. పాఠశాల ముగిసిన అనంతరం విద్యార్థులను గ్రామాలకు చేర్చుతున్న బస్సు, దత్తప్పగూడెం రోడ్డులో అదుపుతప్పింది. బస్సులో ఉన్న 35 మంది విద్యార్థులు భయంతో కేకలు వేయడంతో స్థానికులు వెంటనే స్పందించి వారిని రక్షించారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



**టీ మీడియా, ఆగస్టు 12,కోదాడ:**
కుటుంబ కలహాలతో వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం కోదాడ పట్టణంలోని గోల్డెన్ సిటీలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నూకల మహేశ్ (35) కోదాడలోని ఓ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలో ఉద్యోగిగా పని చేస్తున్నాడు. ఇటీవల కుటుంబంలో తరచుగా గొడవలు జరుగుతున్నాయని బంధువులు తెలిపారు. మహేశ్‌కు కొడుకు, కూతురు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కోదాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## నిత్య పెళ్లికొడుకు కానిస్టేబుల్ నాగరాజు సస్పెన్షన్




**టీ మీడియా, ఆగస్టు 12,కోదాడ :**
నడిగూడెం మండల పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న నాగరాజు విధుల నుండి సస్పెండ్ అయ్యాడు. మైనర్‌ను వివాహం చేసుకున్నందుకు గాను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ నర్సింహ ఉత్తర్వులు జారీ చేశారు. చివ్వెంల మండలానికి చెందిన నాగరాజు ఇప్పటికే మాయమాటలు చెప్పి నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నాడు. ఇందులో ఒక బాలిక కూడా ఉన్నది. ఇక ఐదో పెండ్లికి సిద్ధమవుతుండగా విశ్వసనీయ సమాచారం తెలిసిన ఎస్పీ నరసింహ విచారణకు ఆదేశించారు. నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నది వాస్తవమేనని తేలడంతో కానిస్టేబుల్ నాగరాజును ఎస్పీ సస్పెండ్ చేశారు. అయితే సదరు కానిస్టేబుల్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సమాచారం.

## గ్రంథ పాలకులు ఘన సన్మానం



**టీ మీడియా, ఆగస్టు 12,కొత్తగూడెం:**
జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం లో గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ గారి 133 వ జయంతి సందర్భంగా లిజిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఎస్ ఆర్ రంగనాథన్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా లిజిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు.మాట్లాడుతూ గ్రంథాలయంలో వర్గీకరణ సిద్ధాంతమును ప్రవేశపెట్టి పుస్తకాల వర్గీకరణ సులువు తరం చేశారని కొనియాడారు. ఆయన సేవ మరువలేనిదని విద్యార్థిని విద్యార్థులు పాఠకులకు వివరించారు. ఈ సందర్భంగా గ్రంధా పాలకులు గ్రంథాలయాలకి ఎనలేని సేవ చేస్తున్నారని వారి సేవల వల్ల ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాలు పొందుతున్నారని అన్నారు. వారు అమూల్యమైన సమయాన్ని గ్రంథాలయాల కోసం కేటాయిస్తున్నారని వారి సేవలు మరువలేనివని ఈ సందర్భంగా గ్రంథాలయంలో పనిచేసిన గ్రంథ పాలకులను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఆఫీస్ ఇంచార్జ్ ఎం. నవీన్ కుమార్ , గ్రంధపాలకురాలు జి. మణి మృదుల విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

**టీ మీడియా, ఆగస్టు 12,కొత్తగూడెం లీగల్:**
హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధి తిరుమలకుంట నివాసి లింగాల జయలక్ష్మి తన ఫిర్యాదులో తన భర్త ఆర్.ఎం.పీ. డాక్టర్‌గా లింగాల చక్రధరరావు పని చేస్తున్నాడని, 2022 డిసెంబర్ 08న దురదపాడు (గ్రా) నుండి ఫోన్ వచ్చినదని, పేషెంట్ వైద్యం చేయడానికి వెళుతున్నానని తనకు వరుసకు కోడలైన దాసరి రమణకు చెప్పి బయటకు వెళ్లాడని తాను సాయంత్రం ఇంటికి రాగా చెప్పినది. ఆ రాత్రికి నేను ఫోన్ చేయగా నేను వచ్చేసరికి రాత్రి అవుతుంది మీరు తిని పడుకోండి అని చెప్పారని, ఆ తర్వాత కూడా రెండుసార్లు ఫోన్ చేస్తే తను ఎత్తలేదని, ఇంటికి కూడా రాలేదని. 2022 డిసెంబర్ 9న రెండు సార్లు కాల్ చేశాను, లిఫ్ట్ చేయలేదు. పక్కింటి పరికల చేను రామా నా భర్తకు కాల్ చేయగా ఎవరో లిఫ్ట్ చేసి, మందులు కొనడానికి భద్రాచలం వెళ్ళాడని చెప్పారు. నేను భయం వేసి నా కూతురు బండి ప్రభావతికి ఫోన్ చేయగా, నా వద్దకు వచ్చినది. వినాయకపురం లోని గుగ్లోత్ వెంకటేశ్వరరావు గారి జీడి మామిడి తోట ముందున్న పొలానికి వెళ్ళే దారిలో మృతదేహం ఉందని వార్త వాట్సాప్ గ్రూప్‌లో రావడంతో నా కుమారుడు విజయబాలు హైదరాబాద్ నుండి వాట్సాప్ ద్వారా నా కూతురికి చెప్పడంతో, నా కూతురు నాకు చెప్పకుండా ఆటోలో 11 గంటలకు మృతదేహం వద్దకు తీసుకెళ్లగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కుడి భుజం నుండి పదునైన ఆయుధంతో నరికి చంపిన గుర్తులు ఉన్నాయని, వారిపై తగిన చర్య తీసుకొమ్మని అప్పటి అశ్వారావుపేట సబ్‌ఇన్స్పెక్టర్ బి. రాజేష్ కుమార్‌కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నారు. తదుపరి నాగరాజు సర్కిల్ ఇన్స్పెక్టర్, బి. బాలకృష్ణ సర్కిల్ ఇన్స్పెక్టర్లు దర్యాప్తు అనంతరం కోర్టులో అశ్వారావుపేట మండలం తుమ్మలకుంట నివాసి షేక్ నసీర్ ఏ నజీర్ ఏ ఢంగ్గి అట్టి హత్య చేశాడని, అప్పటి ఇన్స్పెక్టర్ బి. బాలకృష్ణ కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టులో 22 మంది సాక్షుల విచారణ అనంతరం ఇరు పక్షాల వాద, ప్రతి వాదనలు విన్న తదుపరి షేక్ నజీర్‌పై హత్యా నేరము రుజువు కాగా జీవిత ఖైదు, రూ.1000/- జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్‌ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి నిర్వహించారు. అశ్వారావుపేట సబ్‌ఇన్స్పెక్టర్ వై. రాజు, కోర్టు నోడల్ ఆఫీసర్ డి. రాఘవయ్య, లైజన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు, (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి బి. నాగేశ్వరరావు లు సహకరించారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**టి మీడియా, ఆగస్టు 12,పినపాక ప్రతినిధి:**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సౌకర్యాలను కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారంపినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులను అడిగి అందుతున్న సేవలను తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్ దుర్గాభవాని, మధులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. హాస్పిటల్ కు కావలసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మొక్కల సంరక్షణ బాధ్యత కార్యదర్శులదే

**ఎంపీడీఓ రవీంద్ర ప్రసాద్**

**టీ మీడియా, ఆగస్టు 12,కారేపల్లి (సింగరేణి) :**
పంచాయతీ పరిధిలోని మొక్కల సంరక్షణ బాధ్యత పంచాయతీ కార్యదర్శిలదేనని ఖమ్మం జిల్లా సింగరేణి (కారేపల్లి) మండల ఎంపీడీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామ పంచాయతీని మంగళవారం ఆయన సందర్శించారు. ఖమ్మం నుండి ఇల్లెందు వెళ్లే మెయిన్ రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే విధంగా పనులను తక్షణమే ప్రారంభించాలని కార్యదర్శి లోకేశ్వరిని ఆదేశించారు. నర్సరీలో ఏపుగా పెరిగి ఉన్న మొక్కల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏఈ నరేందర్ రావు. ఏపీఓ కోటేశ్వరరావు, కంప్యూటర్ ఆపరేటర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)
సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందిం చాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్‌పెక్టర్‌కు సూచించారు. ఇంటర్ కళాశాలలో మాదక ద్రవ్యలు వినియోగం వల్ల జరిగే నష్టాలు పట్ల అవగాహన కల్పించడానికి ఈ వారం లో ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాలకు వ్యతి రేకంగా అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో విద్యార్థులకు, యువతకు, ప్రజల కు, విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, యువత గంజాయి డ్రగ్స్‌వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటిదశలోనే కట్టడి చేయాలని, కళాశాలల యాజమాన్యాలు, విద్యా ర్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ఈ సమావేశం లో జడ్ పి సి ఈ ఓ నాగలక్ష్మి, ఇంటర్మీడిట్ అధికారి వేంకటేశ్వరరావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, రవాణా శాఖ అధికారి వెంకటరమణ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు మరియు సంబంధిత శాఖల అధికారుల తదితరులు పాల్గొన్నారు.




## ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం

**టీ మీడియా, ఆగస్టు 12,ఖమ్మం రూరల్ :**
మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఈరోజు రెడ్డిపల్లి గ్రామం మారెమ్మ గుడి శ్రీనివాసరెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఖమ్మం జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్, ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులుగా మల్లెల వీరన్న ప్రధాన కార్యదర్శిగా తొర్రికొండ రవి కోశాధికారిగా ఎస్కే గౌసమీయా గౌరవాధ్యక్షులు పెరుమాళ్ళ పల్లి రమేష్ బాబు, కొండపర్తి రఘురాం ప్రసాద్ గౌరవ సలహాదారులు అరేంపుల రామమూర్తి బోయిన సంగయ్య ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు దేవర ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు తిరుపతి రావు, ఖమ్మం టౌన్ అధ్యక్షులు రఘు, ప్రధాన కార్యదర్శి కేస్ బాబా జిల్లా మాజీ గౌరవ సలహాదారులు ఉస్మాన్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరెంపుల మస్తాన్,లాస్య అంజి, శివ, రూరల్ ఉపాధ్యక్షులు యు శ్రీనివాసరెడ్డి జాయింట్ సెక్రెటరీ డి లక్ష్మణ్,ఏ రాజా . మీడియా కోఆర్డినేటర్ బచలకూరి వెంకటేష్ కార్యవర్గ సభ్యులు సునావత్ రవి,%దీ%. సాయి, %ఎ%. సురేష్ %ఎష్ట్ర%. మధు, వంశీ, గోపి, నరేష్, రూరల్ సభ్యులు వేణు గోపి మహేష్ సాయి వకీల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు